# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తాం

## సూపరింటెండెంట్ నరసింహారావు నేత




**ప్రజాపక్షం/నల్లగొండ :** ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి అసౌకర్యం లేకుండా వెంటనే వైద్యం అందాడానికి కృషి చేస్తున్నామని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ జి.నరసింహారావు నేత పేర్కొన్నారు. శుక్రవారం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్పటల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తే పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.హెల్త్ ప్రతి మనిషికి ప్రధానమైనదని ఆసుపత్రి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంటేనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని తెలిపారు. సిబ్బందితో ఒక గ్రూపు ఏర్పాటు చేసి ఆసుపత్రి సమస్యలను ఎప్పటికప్పుడు గ్రూపులో పెట్టడం జరుగుతుందని దీంతో పరిష్కారానికి సులభం అవుతుందన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం జరగాలన్నారు.ప్రతిరోజు జిల్లా ఆస్పత్రిలో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. గతంలో ఆసుపత్రిలో పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉండేదని ప్రస్తుతం ఆ సమస్య లేకుండా పోయిందని అన్నారు. ఆసుపత్రికి మూడు ప్రధాన గేట్లు ఉన్నాయని దీని ద్వారా గతంలో తీవ్రంగా దొంగతనాలు జరిగాయని దొంగతనాలు నిర్మూలించడానికి ఓపీ సమయంలో మూడు గేట్లు ను ఓపెన్ చేసి ఓపి అయిపోయిన తర్వాత రెండు గేట్లు మూసివేసి ఒక్క గేటు ద్వారా రోగులను పంపడం జరుగుతుందని తెలిపారు ఆసుపత్రిలో రోగులకు ఇబ్బంది కలగకుండా ప్రధాన ద్వారాల వద్ద హెల్ప్ డెక్స్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఆస్పత్రి ఆవరణలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని మ్యానువోలుపై మూతలు లేకపోవడంతో రోగులు అందులో పడే పరిస్థితి ఉందని దాతల సహకారంతో మూతలు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఆసుపత్రి మరింత మెరుగుపరిచేందుకు ప్రతిరోజు రెండు డిపార్ట్మెంట్ లతో మీటింగ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సి ఎస్ ఆర్ పండు కింద ఆసుపత్రి అభివృద్ధి కోసం రూ.20 లక్షలు మంజూరయ్యాయని ఆనిధులతో మౌలిక వసతులకు కేటాయిస్తామని అన్నారు. వెల్నెట్ సెంటర్లో అన్ని రకాల మందులు తెప్పించడానికి డిఎంఓ కు లెటర్ పెట్టినట్టు తెలిపారు. అలాగే రాత్రి వేళలో సిబ్బందిని పరిశీలించడానికి ఆకస్మికత తనిఖీ చేస్తామన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ సూపరింటెంట్ జూకూరి శ్రీకాంత్ వర్మ తదితరులున్నారు.



## తుది ఓటర్ల జాబితా విడుదల

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మునిసిపాలిటి వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్‌లలోని పోలింగ్ బూత్‌ల వారిగా ఫోటోతో కూడిన తుది జాబితాను శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయంలో మేనేజర్ అర్చన ప్రకటించారు. ఈ జాబితా మునిసిపల్, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, కలెక్టరేట్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ టిపిఓ శ్రీధర్, టిపిబివో వర్షిత, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, వార్డు ఆఫీసర్స్ ఆనంద్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సిఎం కప్ టార్చ్ ర్యాలీ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడలో ఉత్సాహంగా సీఎం కప్ టార్చ్ ర్యాలిని గురువారం నిర్వహించారు. పట్టణంలోని రామచంద్రగూడెం బైపాస్ వై జంక్షన్ వద్ద ర్యాలిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించేందుకే టార్చ్ ర్యాలి అని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ ఎ.సైదిరెడ్డి, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దావతే ఎ ఇస్లా ఇండియా ఇజ్ తిమను జయప్రదం

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల కేంద్రంలో స్థానిక ఖాద్రీయ మసీదులో నేడు దావత్ ఎ ఇస్లామి ఇండియా ఇజతిమ 2026 అచ్చంపేట మదని ఖాఫీలా ముక్యులు జనవరి 24, 25తేదిలలో జరుగు ఇస్తేమాను జయప్రదం చేయాలని అన్నారు. డిండి పట్టణ మరియు పరిసర గ్రామ ముస్లీం యువకులు పెద్దలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరుతూ శుక్రవారం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో డిండి పట్టణ ఉప సర్పంచ్ కౌసర్ రషీద్, సయిద్ అత్తారి, బాబా అత్తారి, మైనార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ ఉమర్, మాజీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, కార్యదర్శి ఖయ్యుమ్, రెహమాన్, ఖాద్రియ మజీద్ ఇమామ్ నజ్దురుల్ హక్, షేక్ నసీర్, ఉమర్, జహంగీర్, చాంద్‌పాషా, ఖాజాపాషా తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో కంపచెట్ల తొలగింపు

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి అంకమ్మ తల్లి దేవాలయం పక్కన ఉన్న కంపచెట్లను గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి తన సొంత నిధులతో జెసిబి సహాయంతో కంపచెట్లను తొలగించారు. వచ్చే ఫిబ్రవరి 25న అమ్మవార్ల ప్రతిష్ట చేయబడుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జంగాల పుల్లయ్య (అనంతమ్మ), వార్డు సభ్యులు షేక్ మస్తాన్, షేక్ రియాజ్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, నాయకులు షేక్ మైబల్లి, అమరబోయిన శీను, యర్రం శంభిరెడ్డి, తన్నీరు కొండ, తన్నీరు శివ పాల్గొన్నారు.

## బిజెపి సంబరాలు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మహారాష్ట్రలో మున్సిపాలిటీ ఎలక్షన్లో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బిల్లకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. శుక్రవారం నార్కెట్పల్లి లో నల్గొండ సర్కిల్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గణేష్,వార్డు మెంబర్ వడ్డగోని రామలింగం,పాలకూరి రమేష్, సురిగి నాగరాజు, పసునూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల నృత్యం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సంక్రాంతి పండుగ సందర్భంగా హయత్ నగర్ మునుగనూరులోని శ్రీ గోవింద క్షేత్రంలో శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో జరిగిన గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో భూదాన్ పోచంపల్లికి చెందిన శ్రీదేవి నృత్య కేలి అకాడమీ చిన్నారుల కూచిపూడి నృత్యం అందరినీ అలరించింది. ట్రైనర్ కుమారి బడుగు నికిత శిష్యులు అభిరామ్, ఐశ్వర్య, శ్రీనిధి, గీతికలు అద్భుతమైన కూచిపూడి నాట్యం ప్రదర్శించి అందరినీ మంత్రముగ్ధలను చేశారు. కళ్యాణానికి హాజరైన భక్తులు చిన్నారులు చేసిన నాట్యాన్ని చూసి అభినందించారు.

## వ్యక్తి పై కేసు నమోదు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ పోలీసు స్టేషన్ పరిదిలోని మాటూర్‌లో సంక్రాంతి పండుగ రోజు కొత్తకొండ అనన్య (9) నానమ్మ పద్మతో కిరాణా షాపుకు వెల్లుతుండగా తాడూరి రామక్రిష్ణ పల్సర్ బైక్ పై ర్యాష్‌గా వస్తూ డికోట్టినాడు అనన్య తలకు, ఇతర బాగాలలో తీవ్ర గాయాలు కావడంతో భువనగిరి ప్రభుత్వ దవఖానకు తరలించి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. అనన్య తండ్రి రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మోటకొండూర్ ఎస్ఐ అశోక్ తెలిపారు.

## 70 ఏళ్ల చంద్రమ్మ మృతి

**ప్రజాపక్షం/వలిగొండ :** ఎర్ర చంద్రమ్మ(70) గోల్నేపల్లి గ్రామం, వలిగొండ మండలం, యాదాద్రి జిల్లా, చంద్రమ్మ ఇంటి ముందు కూర్చుని ఉండగా గోల్నేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం మత్తులో లారీని వేగంగా నడుపుతూ చంద్రమ్మ మీదికి వెళ్లడంతో కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 వలిగొండ అంబులెన్సులో దగ్గరలో ఉన్న రామన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో నల్లగొండ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు.



## పేదల జీవితాలకు భద్రత లేదు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం పేదల జీవితాలకు భద్రత లేకుండా కుట్ర చేస్తుందని ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, ఏఐకేఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. రైతాంగ, కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామి పథకం పేరు మార్చడమంటే ఆ పథకాన్ని రాబోయే రోజుల్లో రద్దు చేయడమేనన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల జీవితాన్ని చిన్నాభిన్నం చేసేలా వ్యహరిస్తుందని అన్నారు. నరేగా స్తానంలో కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వీబీ రాంజీ చట్టంతో రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ నిర్ణయాల వల్ల వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, కూలీలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన విత్తన బిల్లును తెచ్చి కార్పోరేట్ శక్తులు దోపిడి చేసేందుకు కేంద్రం సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాయికింది సైదులు, వస్కుల సైదమ్మ, అంజనపల్లి రామలింగం, పోతుగంటి కాశీ, జి.సైదులు, ఏపూరి రవి, యాదమ్మ, వి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసించండి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభించే కార్మిక, రైతు, వ్యవసాయ, కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని వ్య.కా.స, రైతు సంఘం, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు కొండమడుగు నరసింహా, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశంలు పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్, వీబీ రాంజి, చట్ట, జాతీయ, విత్తన విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా మూడు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక, కర్షక యాత్ర శుక్రవారం మండల కేంద్రానికి చేరుకోగా స్థానిక సుభాష్ సెంటర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాల్లో కేంద్ర ప్రభు త్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందన్నారు. వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని నర్సింహపురంలోని ఎస్సీ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను సర్పంచ్ వేమూరి సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేవూరి కళ్యాణి, వీరబోయిన నరేష్, కిన్నెర యమున నాగరాజు, రమాదేవి, కిన్నెర మనోజ్, కిన్నెర హరిష్, జనార్ధన్, వీరబోయిన వీరస్వామి, వినోద్, లింగయ్య, రమేష్ పాల్గొన్నారు.

మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను సర్పంచ్ చల్లా గురవయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజ రమేష్‌బాబు, గొలి పూర్ణశంకర్, వార్డు మెంబర్లు కుమ్మరి వెంకన్న పాల్గొన్నారు.



